


19న వికాస ఆధ్వర్యాన జాబ్‌మేళా

రాజమహేంద్రవరం రూరల్ : ఈ నెల 19న 'వికాస' ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో శ్రీరామ్ ఫైనాన్స్‌లో మార్కెటింగ్, రికవరీ, సిస్టమ్ ఆపరేటర్స్, ఇండో ఎంఐఎం, పానాసోనిక్, హ్యుండయ్ కంపెనీలలో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బిటెక్ ఉత్తీర్ణులైన 30 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 19న ఉదయం కలెక్టరేట్ వెనుక గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా) వద్దకు విద్యార్హతల సర్టిఫికెట్స్ జెరాక్స్‌తో నేరుగా హాజరుకావలెనని తెలిపారు. మరిన్ని వివరాలకు www.vikasajobs.com లేదా 7660823903 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

బరకాల కోసం రైతుల నిరీక్షణ

- ఐదేళ్లుగా మొండిచేయి
- పిచికారీ యంత్రాలదీ అదే పరిస్థితి
- రైతులకు తప్పని అవస్థలు



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అకాల వర్షాలు, తుపానుల సమయంలో పంట ఉత్పత్తులను కాపాడుకునేందుకు రైతులకు కావల్సిన టార్పాలిన్ల పంపిణీకి మంగళం పలకటంతో రైతన్నలు అవస్థలు పడుతున్నారు. వరి నూర్పిడి చేసిన తరువాత ధాన్యం ఆరబెట్టే క్రమంలో వర్షాలకు, మంచు వల్ల తడిసిపోకుండా టార్పాలిన్లు వాడతారు. ప్రధానంగా పంట దిగుబడులు చేతికొచ్చే దశలో తుపానులు, వర్షాలు కురిస్తే టార్పాలిన్లకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. 50 శాతం రాయితీపై రైతులకు గత ప్రభుత్వాలు పంపిణీ చేసేవి. గత ఐదేళ్లుగా పంపిణీ జరగలేదు. పంటలకు సోకే తెగుళ్ల, పురుగు మందుల నివారణకు రసాయనాలు పిచికారీ చేసే యంత్రాల పంపిణీ కార్యక్రమానికి ఇదే దుస్థితి ఏర్పడింది. దీంతో జిల్లాలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక భారం తప్పడం లేదు. దీంతో బహిరంగ మార్కెట్‌లో అధిక ధర చెల్లించి కొనుగోలు చేయవలసి వస్తోందని రైతులు వాపోతున్నారు. నాలుగున్నరేళ్ల కిందట వరకు రాయితీపై టార్పాలిన్లు (పరదాలు) రైతులకు అందించేది. మార్కెట్ ధరలో యాభై శాతం రైతుల నుంచి తీసుకుని మిగతా మొత్తం ప్రభుత్వం భరించేది. ఒక్కో రైతుకు రెండేసి టార్పాలిన్లు ఇవ్వడంతో వాటిని వినియోగించుకునేవారు. గతంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను 50 శాతం రాయితీపై అందించేవారు. చిన్న రైతులకు ఎక్కువగా ఉపయోగపడే టార్పాలిన్లు మార్కెట్ ధర రూ.2,500 ఉంటే వాటిని రూ.1,250కే ఇచ్చేవారు. ఏటా మండలానికి 300 నుంచి 350 వరకు సరఫరా చేసేవారు. ప్రస్తుతం టార్పాలిన్లు పంపిణీకి స్వస్తి పలకడంతో రైతులు మార్కెట్‌లో రూ.3,500 వరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. అంత డబ్బులు పెట్టి కొనలేని రైతులు సిమెంట్, ఎరువుల సంచులతో తయారు చేసిన టార్పాలిన్లు కొని సరిపెట్టుకుంటున్నారు. జిల్లాలో వరి, మొక్కజొన్న, కూరగాయ పంటలకు ఎక్కుగా రసాయనాలు పిచికారీ చేయాల్సి ఉంది. దీంతో స్ప్రేయర్ల వినియోగం తప్పనిసరి. సొంతంగా వాటిని కొనుగోలు చేయలేని రైతులు కొంతమంది అద్దెకు తెచ్చుకొని వినియోగిస్తున్నారు. గతంలో 50 శాతం రాయితీపై రైతులకు యంత్ర పరికరాలను అందించేవారు. పిచికారీ యంత్రాల రాయితీ పథకానికి సైతం మంగళం పలకటంతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం తైవాన్ స్ప్రేయర్ల ధర బహిరంగ మార్కెట్లో సుమారు రూ. 25 వేల వరకు ఉంది. అంత పెద్ద మొత్తంలో వెచ్చించలేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నూతన ప్రభుత్వం ఇప్పటికైనా చొరవచూపి తైవాన్ స్ప్రేయర్లు, ఇతర వ్యవసాయ యంత్ర పరికరాలు, టార్పాలిన్లు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

యంత్రాలు, బరకాలు అందించేందుకు చర్యలు

జిల్లావ్యాప్తంగా 12 వేల టార్పాలిన్లు, 19 రకాల యంత్రపరికరాలు సుమారు రూ.45 వేలు అవసరం అవుతాయని గుర్తించాము. రాయితీపై రైతులకు ప్రభుత్వం అందజేయనుంది. ఈ సంఖ్య పెరిగినా రైతులందరికీ అందించేలా చర్యలు చేపడతాము.

- ఎస్.మాధవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి.

8 నుంచి 15 వరకూ ప్రజాపోరు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

నవంబర్ 8 నుంచి 15 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపోరు కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. కాకినాడలోని సుందరయ్యభవన్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న పారిశ్రామిక విధానాలపై కార్మిక సంఘాలతో సమగ్రంగా చర్చించాలని, తర్వాతే తుది రూపం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పారిశ్రామిక విధానం దివాలాకోరు విధానం అని ఎద్దేవా చేశారు. ముందుగా వ్యవసాయ విధానాన్ని పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రగతే లక్ష్యం అంటూ ఆరు కొత్త పాలసీలను ప్రకటించిందన్నారు. ఇందులో భాగంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిందన్నారు. ఇంత వరకూ ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో చెప్పాలన్నారు. డిఎస్‌సిపై సంతకం చేశామని చెప్పుకోవడం మినహా నాలుగు నెలలుగా దీని ఊసే ఎత్తలేదన్నారు. డిఎస్‌సి ఎప్పుడు పెడతారనేదానిపై స్పష్టత కరువైందన్నారు. అభ్యర్థులు కోచింగ్‌లు తీసుకుని ఎదురు చూస్తున్నారన్నారు. ఎపిపిఎస్‌సికి చైర్మన్ కూడా లేరన్నారు. 20 లక్షల ఉద్యోగాలని భ్రమలు పెట్టి జనాలను మోసం చేయడం తప్ప ఇంకొకటి కాదన్నారు.

కాకినాడలోనే 2008లో 10 వేల ఎకరాలతో సెజ్ ప్రారంభించారన్నారు. పుష్కరకాలం దాటినా నేటికీ పరిశ్రమలు రాలేదన్నారు. ఇప్పటివరకు అక్కడ ఎన్ని పరిశ్రమలు పెట్టారు? ఎంతమందికి ఉపాధి లభించిందనేది ప్రభుత్వం తేల్చి చెప్పాలన్నారు. పారిశ్రామిక వేత్తలను సష్టిస్తామని చెప్పిన ఆలోచన మంచిదే అయినప్పటికీ మరి వ్యవసాయం ఉత్పత్తి సంగతి ఏంటని ప్రశ్నించారు. అన్నపూర్ణగా పేరు ఉన్న ఎపిని ఆకలిరాజ్యంగా మార్చేస్తారా? అని ప్రశ్నించారు. నేడు వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. రాష్ట్రంలోనే పారిశ్రామికవేత్తలు రూ.లక్ష కోట్లు ఎగ్గొట్టారన్నారు. దమ్ముంటే అవన్నీ ముక్కు పిండి వసూలు చేయాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. గతంలో జగన్ మోడీ జపాన్ని చంద్రబాబు అందుకున్నారని విమర్శించారు. మోడీ చేతిలో కీలుబొమ్మలా మారారన్నారు. విభజన తర్వాత పదేళ్లలో రెండు ప్రభుత్వాలు మారాయని, ఈ కాలంలో ఎంతమందికి ఉపాధి కల్పించారు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలను భ్రమల్లో పెట్టి మోసం చేయడం తగదని ప్రభుత్వానికి హితవు పలికారు. బడా పారిశ్రామికవేత్తలకు అడ్డుగోలు భూ పంపిణీ కార్యక్రమాలను నిలుపుదల చేయాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాకుండా ఈజ్ ఆఫ్ వెల్ఫేర్, కార్మికులకు కనీస వేతనం, వారి భద్రత సంక్షేమాలను పట్టించుకోవాలన్నారు. కాకినాడ సెజ్‌లో చంద్రబాబు మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని చెప్పారని, కాని చేయలేదన్నారు. ఇప్పుడైనా హామీని అమలు చేయాలన్నారు. సెజ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేయాలి లేదా తిరిగి రైతులకు భూములైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లాలో 10 వేల మంది మత్యకారులకు నేటికీ వేట నిషేధ పరిహారం అందలేదన్నారు. తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తుపానుల సమయంలోనూ వేట నిషేధ పరిహారాన్ని ఇవ్వాలన్నారు. కాకినాడ జిల్లాలో ఏలేరు ఆధునికీకరణను తక్షణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాపోరు జయప్రదానికి పిలుపు

ప్రజాసమస్యలపై నవంబర్ 8 నుంచి 15వ తేదీ వరకు ప్రజాపోరు పేరుతో వారం రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు. వీటిని విజయవంతం చేయాలన్నారు. అలాగే ట్రూఅప్ ఛార్జీల పేరుతో చట్టాలకు వ్యతిరేకంగా ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపుతున్నారన్నారు. వీటిని రద్దు చేయాలని ఈనెల 18న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా చేపడుతున్నామన్నారు. నూతన మద్యం పాలసీ వల్ల రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేని చోట్ల షాపులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వరరావు, కాకినాడ జిల్లా సిపిఎం కన్వీనర్ ఎం.రాజశేఖర్, నాయకులు దువ్వా శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, కరణం ప్రసాదరావు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ విగ్రహంపై మళ్లీ రగడ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ముసుగు తొలగింపుతో గ్రామంలో రెండు సామాజిక వర్గాల మధ్య గురువారం వివాదం చోటు చేసుకుంది. తాడిపర్రులో ఒక సామాజిక తరగతికి చెందిన వారు అజ్జరం రోడ్డు, మురికి కోడుపై సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ విగ్రహ ఏర్పాటును మరో సామాజిక వర్గీయులు వ్యతిరేకించడంతో నాటినుండి ఇరు వర్గాల మధ్య పదేపదే చిన్నచిన్న ఘర్షణలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతంలో అప్పటినుండి 144 సెక్షన్ అమలులో ఉంటోంది. పోలీస్ పికెటింగ్ కొనసాగుతోంది. బుధవారం గ్రామంలో రేణుక యల్లమ్మ దేవాలయం విజయదశమి ఉత్సవాల ముగింపు సందర్భంగా గ్రామంలో అమ్మవారి ఊరేగింపు లో చెలరేగిన ఘర్షణలో కోపోద్రిక్తులైన మహిళలు పాపన్న గౌడ్ విగ్రహానికి వేసి ఉన్న ముసుగును తొలగించేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో సుమారు 200 మంది పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది తాడిపర్రుకు చేరుకున్నారు. ఆర్‌ఒడి డాక్టర్ రాణి సుస్మిత ఇరు వర్గాల వారితో పలు దఫాలు చర్చలు జరిపి, 144 సెక్షన్ అమలులో ఉండగా విగ్రహం ముసుగు తొలగించవద్దని తెలిపారు. సభ్యులతో పీస్ కమిటీ ఏర్పాటు చేశారు.



భారీ వర్షంలో విగ్రహం వద్ద బైఠాయించిన మహిళలు



వైద్య శిబిరంలో పాల్గొన్న రెడ్డి రమణ తదితరులు

పలువురికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ఆదేశాల మేరకు గురువారం మహాలక్ష్మి కృష్ణ నగర్, శ్రీరూపానగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాలచర్ల పిహెచ్‌సి సిబ్బంది, 104 సిబ్బంది ఈ వైద్య శిబిరంలో సేవలందించారు. ఇదే విధంగా ప్రతి నెలా 3వ గురువారం వైద్య శిబిరం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ శిబిరంలో కూటమి నాయకులు అనంతలక్ష్మి, తరిట్ల చింతాలమ్మ, రెడ్డి రమణ, రాజు, బాబీ, పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-70 సెంటర్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కెఎస్ఆర్‌వి విజయ కుమారి గురువారం తనిఖీ చేశారు. కేంద్రంలో ఉన్న పిల్లలను ఈ నెల పాఠాలు అడిగి తెలుసుకున్నారు, కేంద్రంలో వండిన ఆహార పదార్థాలను పరిశీలించి సంంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ప్రాజెక్ట్ సిడిపి డి.మమ్మీ, జిల్లా ఎల్ఒ రాజ్యలక్ష్మి, లీగల్ అడ్వకేట్ శ్రీగౌరి, సెక్టార్ సూపర్వైజర్ పివి.పద్మావతి, అంగన్వాడీ కార్యకర్త జి.సుశీల, ఆయా వెంకటరమణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి దుర్గేష్ శంకుస్థాపన

ప్రజాశక్తి-పెరవలి

పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గురువారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అజ్జరం, కాకరపర్రు గ్రామాల్లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు అజ్జరంలో రూ.32 లక్షలతో 4 పనులు, కాకరపర్రులో రూ.36 లక్షలతో 3 పనులకు మంత్రి దుర్గేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతికి బాటలు వేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామాల్లో సిసి రోడ్లతో పాటు రాబోయే రోజుల్లో డ్రెయిన్లు, ఆర్ అండ్ బి రోడ్లు వంటి పనులకు ప్రాధాన్యతనిచ్చిన కూటమి ప్రభుత్వం త్వరితగతిన అన్ని పనులూ పూర్తి చేసేలా చర్యలు చేపట్టనుందన్నారు. నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గారపాటి నాగ సుధా, గుబ్బల ఆదిలక్ష్మి శ్రీనివాస్, పిప్పర రవి, అతికాల శ్రీను, ఎంపిపి కె.సీతారామ్‌ప్రసాద్, బొడ్డు రామాంజనేయులు, గంటి శ్రీను, సంగీతం నాగు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సిహెచ్‌వి.వెంకటరమణ, తహశీల్దారు డి.అచ్యుతకుమారి పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి దుర్గేష్

డిపిఒ శ్రీనివాసరావు మృతికి కలెక్టర్ సంతాపం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్



నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

డిపిఒ శ్రీనివాసరావు మృతికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, డిఆర్ఒ జి.నరసింహులు ఇతర జిల్లా అధికారులు నివాళి అర్పించారు. తొలుత డెల్టా హాస్పిటల్‌కు వెళ్ళిన కలెక్టర్ డిపిఒ భౌతికకాయానికి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కలక్టరేట్‌లో నిర్వహించిన సంతాప సభలో కలెక్టర్ ప్రశాంతి మాట్లాడారు. శ్రీనివాసరావు ఎంతో సౌమ్యునిగా, నిబద్ధత కలిగిన అధికారిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేవారన్నారు. శ్రీనివాసరావు సెప్టెంబరు 30న డిపిఒగా బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం సమగ్ర శిక్ష, ఎడిషనల్ కో ఆర్డినేటర్‌గా పని చేస్తూ జిల్లాకు బదలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, జిల్లా సహకార అధికారి ఆర్.శ్రీరాములు నాయుడు, సిపివో ఎల్.అప్పలకొండ పాల్గొన్నారు.

సమస్యలపై మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిఇఒ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపస్ రావు ప్రారంభించారు జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూళ్లలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎస్‌జిటి, పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులలో అర్హులైన వారికి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని, మున్సిపల్ హెచ్ఎంలలో అర్హులైన వారిని అర్బన్ ఎంఇఒలుగా నియమించాలని, మున్సిపల్ టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలని, మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ ఖాతాలు తెరిపించాలని, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ డిప్యూటేషన్ ప్రాతిపదికన అధ్యాపక పోస్టుల భర్తీ కోసం పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన నోటిఫికేషన్లో అర్హత కలిగిన మున్సిపల్ ఉపాధ్యాయులను అనుమతించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబర్ 24న విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని తెలిపారు. అనంతరం డిఇఒ కె.వాసుదేవరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్.రవి బాబు, ఇ.శ్రీమణి, రమేష్ బాబు, నగర అధ్యక్షులు జెవి.అప్పారావు, ప్రధాన కార్యదర్శి జెవివి.సుబ్బారావు, నరేష్, జెడి సుహాసిని, తేజ, విజయ్ కుమార్, ప్రసన్నేశ్వరి పాల్గొన్నారు.



డిఇఒకు వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ ఉపాధ్యాయులు



ధర్నాలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయకర్

సమస్యలపై కాంట్రాక్టు లెక్చరర్ల నిరసన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

కాంట్రాక్ట్ లెక్చరర్స్ తమ హక్కుల సాధన సమస్యల పరిష్కారం కోసం గురువారం నిరసన తెలిపారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులర్ చేసేందుకు ఉద్దేశించిన యాక్ట్ నెంబర్ 30 జిఒ నెంబర్ 114ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాధర్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపేట వేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ చిన్న చిన్న సాంకేతిక కారణాల ఫలితంగా నిలిచిన ఫైల్స్‌పై ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను క్రమబద్ధీకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- గోకవరం, పెరవలి, చాగల్లు

గోకవరం మండలంలోని 33 కెవి గోకవరం ఫీడర్ 33/11 కెవి తంటికొండ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ రాజమహేంద్రవరం ఇఇ దాట్ల శ్రీధర్ తెలిపారు. ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు తంటికొండ, గాదులపాలెం, ఇటికాయకలపల్లి, గోపాలపురం గ్రామాలకు, కోరుకొండ మండలంలోని గరగలంపాలెం, అచ్చియ్యపాలెం, దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేట, రమణయ్యపేట, శరభవరం, ఉప్పయ్యపాలెం, కమలంపాలెం, పొతుకొండ, దేవారం, పోతవరం గ్రామాలకు సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పెరవలి మండలం కానూరు, నడుపల్లి, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు గ్రామాలకు శుక్రవారం, శనివారం ఆదివారం వ్యయసాయ, ఆక్వా రైతులకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని నిడదవోలు ఇఇ ఎన్.నారాయణ అప్పారావు, ఎఇ డేవిడ్ నిశ్చల్ తెలిపారు.

చాగల్లు మండలంలో శుక్రవారం చిక్కాలపాలెం, వెంకటాద్రి స్పిన్నింగ్ మిల్లుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ అధికారి ఎస్.త్రిమూర్తులు తెలిపారు.

ఉండ్రాజవరం మండలంలోని పాలంగిలో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని నిడదవోలు ఇఇ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు.

నేటి నుంచి గ్రామ సభలు

ప్రజాశక్తి -దేవరపల్లి

నేటి నుంచి భూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొండగూడెం, ధూమంతునిగూడెం, దుద్దుకూరు, గౌరీపట్నం, లక్ష్మీపురం, పల్లంట్ల, త్యాజంపూడి, కురుకూరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు దేవరపల్లి తహశీల్దారు రాజ్యలక్ష్మి తెలిపారు. సదరు గ్రామ సభల్లో రీ సర్వే భూసంబందిత సమస్యలు ఏమైనా ఉంటే సదరు రైతులు ఆయా గ్రామాలలో దరఖాస్తు చేసుకోవచ్చునని, ఈ గ్రామ సభలు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

కార్టూన్ 'నిజం'



మావాళ్లూ రెడ్ బుక్స్ రాస్తున్నారు
: జగన్

సూక్ష్మ సేద్యం పథకం ప్రారంభం

ప్రజాశక్తి-గోపాలపురం

ఎన్‌డిఎ కూటమి రైతు పక్షాన నిలబడి అండగా ఉంటుందని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గురువారం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సూక్ష్మ సేద్య పథకాన్ని ఆయన ప్రారంభించారు. రైతులకు డ్రిప్ పరికరాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంత రైతులు వ్యవసాయం సాగు చేసుకునేందుకు డ్రిప్ ఇరిగేషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు పూర్తిగా నష్టపోయి అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మెట్ట ప్రాంతం రైతులకు డ్రిప్ ఇరిగేషన్ వ్యవసాయానికి ఆధారమని అన్నారు. అందులో భాగంగా ఐదు ఎకరాల లోపు చిన్న సన్నకారు రైతులకు 90 శాతం రాయితీ మీద సూక్ష్మ సేద్య పథకము క్రింద డ్రిప్ పరికరాలు అందించినట్లు తెలిపారు. ఐదు ఎకరాల నుండి ఎకరాల వరకు పెద్ద రైతులకు 50 శాతం రాయితీ మీద పరికరాలు పొందవచ్చని అన్నారు. చిన్న సన్నకారు రైతులకు 55 శాతం రాయితీ మరియు పెద్ద రైతులకు 45 శాతం రైతులతో స్ప్రింక్లర్ లను పొందవచ్చునని అన్నారు. ఎపిఎంఐపి పథకం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.దుర్గేష్ మాట్లాడుతూ రైతులు బిందు సేద్యం నూతన టెక్నాలజీని ఉపయోగించుకొని వ్యవసాయం చేయడం ద్వారా తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలను పొందవచ్చునని అన్నారు. రైతులకు బిందు సేద్యం డ్రిప్ ఇరిగేషన్ ద్వారా తక్కువ నీటితో ఎక్కువ ఎకరాలలో వ్యవసాయం చేయవచ్చునని అన్నారు. బిందు సేద్యం ద్వారా కలుపు నివారించుకోవచ్చన్నారు. పంట నాణ్యతను పెంచుట అధిక దిగుబడి పొందవచ్చునని అన్నారు. మొక్కకు కావలసిన నీటిని అందించడం ద్వారా నీటి వాడకం తగ్గించవచ్చన్నారు. రైతులకు కూలి ఖర్చు కరెంటు ఖర్చులు ఆదా చేయవచ్చునని తెలిపారు. జిల్లాలో 2024 -25 సంవత్సరానికి 9 వేల హెక్టార్లుకు డ్రిప్ ఇరిగేషన్ భౌతిక లక్ష్యంగా నిర్ధేశించినట్టు తెలిపారు. ఇప్పటికీ డ్రిప్ కోసం 554 హెక్టర్లకు రైతులు రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలిపారు. డ్రిప్ కావలసిన రైతులు రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి జి.రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రాజారావు, టిడిపి మండల నాయకులు రొంగల సత్యనారాయణ, గద్దే హరిబాబు, వడ్లమూడి రమేష్, పిన్నమనేని నాగేంద్ర, కొర్లపాటి రాము, పడమటి శీను, కూనపోం ప్రసాద్ బాబు పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.



సూక్ష్మసేద్యం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు

నేరాలు ఘోరాలు

గల్లంతైన విద్యార్థి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు రూరల్

గోపులంక వద్ద గోదావరిలో గల్లంతైన శశి వేలు వెన్ను ఇంజనీరింగ్ విద్యార్థి కూతాని సాయి చంద్ర(21) మృతదేహం గురువారం రాత్రి లభ్యమైంది. స్థానిక మత్స్యకారులు గోదావరిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినా రాత్రి వరకూ ఆచూకీ లభించలేదు. చివరి ప్రయత్నంగా స్థానిక మత్స్యకారులు గాలింపు చేపట్టడంతో ఘటనా స్థలం వద్దే మృతదేహం లభ్యమయింది. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ, తహశీల్దార్ పి.త్రినాథరావు, విఆర్ఒ సుబ్రహ్మణ్యం మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

14.5 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గురువారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో ఎస్ఐ శివనాగు గురువారం సిబ్బందితో వాహనాలు తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలోనే మోటార్ సైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు 14.5 కేజీల గంజాయిని తరలిస్తున్నట్లు ఈ తనిఖీల్లో గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట కేతావత్ స్వామి నాయక్, ఎం.బాల గణేష్‌ను అరెస్టు చేశారు.

రూ.లక్ష విలువైన నగలు చోరీ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం బొర్రంపాలెం గ్రామంలో సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఎస్ఐ శివనాగు తెలిపిన వివరాల ప్రకారం..బొర్రంపాలెం గ్రామానికి చెందిన మంగిన వీర వెంకటేశ్వరరావు, తన కుటుంబంతో పాటు ఉపాధి నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నారు. ఈనెల మొదటి వారంలో వచ్చి వికలాంగు పెన్షన్ తీసు కునేందుకు వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్లిపోయారు గురువారం ఉదయం ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి ఉండటంతో స్థానికులు వెంకటేశ్వరరావుకు సమాచారం ఇచ్చారు. దీంతో వెంకటేశ్వరరావు బంధువు భేరి వీరలక్ష్మి వచ్చి చూడగా బీరువాలో లక్ష రూపాయల విలువ చేసే ఆభరణాలు, దేవుడి గదిలో రూ.20 వేలు చోరీకి గురయినట్లు గుర్తించారు. వీరలక్ష్మి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-రాజానగరం

ఇన్‌స్ట్రాగామ్‌లో పరిచయమైన వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేయడంతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాతేరులో చోటు చేసకుంది. ఎస్ఐ మనోహర్ తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన ఉల్లి ఉమా దేవి (32)కి ఏడాది క్రితం విశాఖపట్నంకు చెందిన ఒక వ్యక్తితో ఇన్‌స్ట్రాగామ్‌లో పరిచయం ఏర్పడింది. అనంతరం ఆమె అతడికి బంగారు వస్తువులు ఇచ్చింది. అతడు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతో అత్త వారింట్లో గొడవ జరిగింది. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లి చీరతో సీలింగ్‌కు బుధవారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె ఏడాది చిన్నారి ఉంది. ఆమె తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మనోహర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గొర్రెల అపహరణ : నిందితుల అరెస్టు

ప్రజాశక్తి -గోకవరం

రంగంపేట మండలం వడిశలేరు గ్రామానికి చెందిన తర్రా నాగేశ్వరరావు సెప్టెంబర్ 9న గోకవరం మార్కెట్‌కు తన 4 గొర్రెలను అమ్మడానికి తీసుకువెళ్లారు. గొర్రెలను మార్కెట్లో ఉంచి పక్కకు వెళ్లి తిరిగి వచ్చేసరికి మూడు గొర్రెలు కనబడలేదు. గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు గుర్తించి గోకవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ పవన్ కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. గోకవరం డ్రైవర్స్ కాలనీకి చెందిన తెలగపాములకు చెందిన బండి పోసియా, పసుపులేటి దేవదాసు గొర్రెలను మార్కెట్ నుంచి అపహరించినట్టు గుర్తించారు. గొర్రెలను స్వాధీనం చేసుకుని వాని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

బంగారు ఆభరణాల అపహరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడకు చెందిన చిటికెన సోమరాజు నివాసంలోని ఇంటి కబోర్డ్‌లో ఉంచిన 40 కాసుల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారని ఎస్ఐ ఎం.అశోక్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఆత్రేయపురం మండలంలోని బొబ్బర్లంకకు చెందిన జానా మారుతి శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన మామయ్య చిటికెన సోమరాజు జొన్నాడలో నివాసం ఉంటున్నారు. సోమరాజు భార్య అనారోగ్యం కారణంగా ఇంటికి తాళం వేసి గత కొంతకాలంగా హైదరాబాదులో వారు ఉంటున్నారు. ఎప్పటిలాగే పనిమనిషి గురువారం ఉదయం ఇల్లు శుభ్రం చేయుటకు వచ్చింది. ఇంటి డోర్ తీసి ఉండటం గమనించి వెంటనే విషయం తనకు తెలియపరచగా ఫిర్యాది వచ్చి చూసుకోంది. ఇంటి మెయిన్ డోర్ తలుపు పగలగొట్టి ఇంటిలోనికి ప్రవేశించి ఇంటి కబోర్డ్ లో ఉండవలసిన సుమారు 40 కాసుల బంగారాన్ని ఎవరో గుర్తుతెలియని దొంగలు ఆపహరించిపోయారని గుర్తించింది. ఈ మేరకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, సిఐ సిహెచ్.విద్యాసాగర్ కి సమాచారం అందజేయగా ఆయన ఘటన స్థలానికి వచ్చి పరిశీలించడం జరిగింది. అలాగే క్లూస్ టీం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ వచ్చి నేరస్థలంలో ఫింగర్ ప్రింట్స్‌ను సేకరించారు. దోషులను గుర్తించేందుకు అని చర్యలు తీసుకుంటూ దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వాసుపత్రిలో తనిఖీలు

ప్రజాశక్తి - యానాం రూరల్

స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని ఆర్ఎఒ మునిస్వామి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఒపిడి, ఫార్మసీ విభాగాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిడిటి.రవిశంకర్ పాల్గొన్నారు.

కృష్ణదేవరాయలుకు ఘన నివాళి

శ్రీకృష్ణదేవరాయల వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్‌పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ఎస్ఐ మురుగానందం పాల్గొన్నారు.

మహిళల అక్రమ రవాణాను అడ్డుకోవాలి

ప్రజాశక్తి-గోపాలపురం

మహిళల అక్రమ రవాణా, లైంగిక దాడులను నిరోధించాలని ప్రజ్వల కో ఆర్డినేటర్ టి.శ్రావ్యశృతి, గోపాలపురం ప్రాజెక్టు సిడిపిఒ నాగలక్ష్మి అన్నారు. గోపాలపురం ఐసిడిఎస్ కేంద్రంలో సిడిపిఒ నాగలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ అక్రమ రవాణా ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉందన్నారు. మహిళల అక్రమ రవాణాకు, లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ 28 సంవత్సరాలుగా పద్మశ్రీ డాక్టర్ సునీతా కృష్ణన్ ఆధ్వర్యంలో పని చేస్తోందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయంతో ఇప్పటి వరకు 28,200 మంది మహిళలను కాపాడి పునరావాసం కల్పించినట్లు తెలిపారు. మహిళలు రక్షణ కోసం 1930 టోల్ ఫ్రీ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

పుల్లా కుటుంబానికి చందన పరామర్శ

ప్రజాశక్తి-కడియం

ఇటీవల మృతి చెందిన శ్రీసత్య దేవా నర్సరీ అధినేత, కడియం నర్సరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పుల్లా సత్యనారాయణ (చంటియ్య) కుటుంబాన్ని వైసిపి రూరల్ మాజీ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గురువారం పరామర్శించారు. తొలుత చంటియ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన కుమారుడు పుల్లా పెద సత్యనారాయణ, సోదరులను ఓదార్చి సానుభూతి తెలిపారు.

విద్యావంతులు ఆదర్శంగా నిలవాలి

ప్రజాశక్తి-కడియం

పట్టభద్రులంతా తప్పని సరిగా ఓటు నమోదు చేసుకుని విద్యావంతులైన వీరంతా అందరికీ ఆదర్శంగా నిలవాలని వైసిపి కడియం మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ సూచించారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేసారు. రానున్న ఉభయ గోదావరి జిల్లాల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం కోసం పట్టభద్రులంతా సమాయత్తం కావాలన్నారు. నవంబర్ 2021 నాటికి గ్రాడ్యుయేషన్, తత్సమాన డిగ్రీ పట్టాపొందిన వారు ఓటు నమోదుకు అర్హులన్నారు. గతంలో ఓటు వినియోగించుకున్న పట్టభద్రులు కూడా తప్పనిసరిగా నూతనంగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటు నమోదు, వినియోగం గ్రాడ్యుయేట్స్ అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. దీనిపై ప్రభుత్వం విస్తత ప్రచారం కల్పించాలన్నారు.



కుటుంబాలను పరామర్శిస్తున్న చంటిబాబు

పలువురికి చంటిబాబు పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన పలు కుటుంబాలను గురువారం జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పరామర్శించారు. కాకర అర్జునుడు కుమారుడు విష్ణు కుటుంబాన్ని, అంగారపు రాఘవ కుటుంబాన్ని, వరలక్ష్మి కుటుంబ సభ్యులను, సత్తిబాబు కుటుంబ సభ్యులను చంటి బాబు పరామర్శించారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. SENIOR CIVIL JUDGE COURT, KAKINADA

I.P.No.02/2017

Between

DULIPUDI VEERA VENKATA NAGAVENI & OTHERS ... Petitioners

AND

DULIPUDI EESWARI AND & 3 OTHERS ... Respondents

NOTICE

పై నెంబరు Insolvency Proceedings. లో 1,3, respondents అయిన Dulipudi Eeswari, W/o. Adinarayana, బెజవాడ వారి వీధి, యానాం మరియు Chinthalapudi Venkata Lakshmi, W/o. Venkata Nagaraju, Jagannathapuram, Kakinada వారి యిరువురికి ఎన్ని సార్లు సమన్లు పంపించినప్పటికి పుచ్చుకోకుండా Evade చేయుచుండడం వలన పై నెంబరు కేస్‌లో వాయిదా **ది. 28-10-2024 వ తేదీన** వాయిదా అయినందున సదరు తేదిన మీరు స్వయంగా కాని ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరు కావలసియున్నది. లేనిచో మీ పరోక్షమునందు తీర్పు చెప్పబడును అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

పిటీషనర్ తరపున న్యాయవాది
N. Nagababu
Advocate, KAKINADA.
Kakinada.
Dt. 17-10-2024

దస్తావేజులు పడిపోయినవి

సఖినేటి ప్రకాష్‌రాజు, తండ్రి: రామరాజు అను నేను నా పేరున గల దస్తావేజు నెం. 404/2002 రు గల ఒరిజినల్ సెటిల్‌మెంట్ దస్తావేజును ది. 14-10-2024వ తేదీన నా ఒరిజినల్ దస్తావేజు తీసుకొని ఊరు వెళ్ళు నిమిత్తం రావులపాలెం బస్టాండు వద్దకు వచ్చే సరికి నా ఒరిజినల్ దస్తావేజు గల బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు.

సఖినేటి ప్రకాష్‌రాజు
తండ్రి: రామరాజు
డోర్ నెం. 4-28, రాజుల సంఘం వీధి
రావులపాలెం, సెల్: 9010436456

పులగుర్త వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పులగుర్త వస్త్రాలకు తగిన ప్రాచుర్యం కల్పించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో చేనేత, ఇతర అనుబంధ శాఖల అధికారులతో కలిసి పులగుర్త, మురమండ సొసైటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇప్పటికే పులగుర్త చేనేత వస్త్ర సొసైటీకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆ చేనేత వస్త్రాలకు మరింత గుర్తింపు కలుగ చేసేందుకు, విలువ ఆధారిత గుర్తింపు తీసుకుని రావాల్సి ఉందన్నారు. పాలిటెక్నిక్ ఇతర కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో పులుగుర్త వస్త్రాలతో ఒక ఫ్యాషన్ ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో చేనేత జౌళి అధికారి, కెఎస్.పెద్దిరాజు, సత్యనారాయణ రాజు, మురముండ కార్యదర్శి పోతు రాజు, అభివృద్ధి అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

డిసెంబర్ లోగా గృహాలు పూర్తి చేసుకోవాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి



నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

సొంత ఇంటి నిర్మాణాల కోసం గుర్తించిన లబ్ధిదారులు 2024 డిసెంబర్ లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ఇఇ సిర్రా చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని అన్నదేవరపేట శివారునుగల లేఅవుట్‌ను ఆయన సందర్శించారు. అక్కడ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ లే అవుట్‌లో 857 మంది లబ్ధిదారులకు అనుమతులు ఇవ్వగా ఇంతవరకు 92 మంది లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేసుకున్నారని అన్నారు. డిసెంబర్ నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తయిన వారికి బిల్లులు మంజూరు చేస్తామని అన్నారు. ఈయన వెంట డిఇ డి.శ్రీనివాస్, ఎఇ శ్రీనివాస్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వాణి, వర్క్ ఇన్స్పెక్టర్ ఉన్నారు.

గంబూషియా చేపల విడుదల

ప్రజాశక్తి-కడియం

దోమల లార్వా నిర్మూలనలో భాగంగా నీరు నిల్వలు వున్న ప్రాంతాల్లో గంబూషియా చేపలను గురువారం విడుదల చేశారు. మండలంలోని వేమగిరిలో గుత్తుల వెంకటస్వామి కాలనీ, వాటర్ ట్యాంక్ ఏరియాలో గంబూషియా చేపలను వదలినట్లు ఆరోగ్య విస్తరణాధికారి ఎంవిబి.రామకృష్ణ తెలిపారు. గంబూషియా చేపలను వదలడం వలన దోమలు పెట్టిన లార్వాను ఈ చేపలు తినే స్తాయని తద్వారా దోమల వ్యాప్తి తగ్గి వీటి ద్వారా వ్యాపించు జ్వరాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.మురళీకృష్ణ, ఎం.మాధురి, వి.ఉమా మహేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్ మేళా ద్వారా 51 మంది ఎంపిక

ప్రజాశక్తి-గోపాలపురం

నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాధికారి గంటా సుధాకర్, జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం గోపాలపురంలోని ఎంపిడిఒ ఆఫీస్ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా సుధాకర్, హరీష్ చంద్ర ప్రసాద్ మాట్లాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా యని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 3 ప్రముఖ కంపెనీలు ఎల్ఐసి ఆఫ్ ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, జీనియస్ కన్సల్టెన్సీ లిమిటెడ్ ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 123 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 51 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హబ్ కో ఆర్డినేటర్ సత్య శ్రీనివాస్, జిల్లా నియామక అధికారి డి.పావనీప్రియ, ఎల్ఐసి కంపెనీ కొవ్వూరు మేనేజర్ శ్రీరామ్, డెవలప్మెంట్ ఆఫీసర్లు జి.శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, రమేష్ బాబు, భానుచంద్, ఠాగూర్ జైబాబు పాల్గొన్నారు.

నేడు రీ సర్వే సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

గతంలో నిర్వహించిన పొలాల రీ సర్వేపై భూ యజమానులకు ఏవైనా సమస్యలుంటే నేడు వేలివెన్ను పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించే రీ సర్వే సమస్యల పరిష్కార వేదికలో పరిష్కరించుకోవచ్చని తహసిల్దార్ పిఎన్‌డి ప్రసాద్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రీ సర్వే డిటి ఎం.హరిప్రసాద్, మండల సర్వేయర్ జి.శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొంటారని తెలిపారు.

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 49/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Undamatla Narasimha Murthy and Others ***...Opponents***

Opp-3: Singamsetti Naga Rama Kumar, Suryanarayana, Hindu, aged 50 yrs, Cable Net Works, Kadiyam, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapulanka.

Opp-4: Borusu Veera Venkata Subrahmanyam, S/o. Suryanarayana Murthy, Hindu, aged 40 yrs, Dhanalakshmi Nursery and Scaping works, R/o. D.No. 7-16, Borusu vari Street, Kadiyapulanka. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.9,50,400/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 మరియు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 71/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Bodde Murthy Raju and Others ***...Opponents***

Opp-1: Bodde Murthy Raju, S/o. Narasimha Murthy, Hindu, aged 58 yrs, Divisional Engineer, Irrigation Department, E.G.Dt. R/o. D.No. 5-400, High School Road, Rampachodavaram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.54,052/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 95/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Chaganti Durga Devi and Others ***...Opponents***

Opp-4: Putta Bhavani, D/o. Venkata Rao, Hindu, aged 36 yrs, Student, Boys Hostel, R/o. D.No. 6-19, G.S.L. Medical College, Rajanagaram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,52,775/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 115/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Pachipala Venkata Durga Rao and Others ***...Opponents***

Opp-2: Pachipala Venkata Naga Lakshmi, W/o. P.Kanaka Durga Rao, Hindu, aged 34 years, Property Holder, R/o. D.No. 58-10-1, Sanjeeva Nagar, Panasa Chettu Center, Rajamahendravaram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.37,51,714/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 135/2021

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Shaik Abdulla and Others ***...Opponents***

Opp-3: Gudala Bhaskara Rao, S/o. Lazar, Hindu, aged 45 yrs, Office Subordinate, Emp. Code: 0304731, G.P.F. No. 22933/ZPPF, M.D.O. Office at Maredumilli, R/o. D.No. 7-143, Nehru Colony, Jaggampeta. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,05,150/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 269/2021

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Kadi Lakshmi Priyanka and Others ***...Opponents***

Opp-1: Kadi Lakshmi Priyanka, W/o. Divya Satya Pallapa Raju, Hindu, aged 24 yrs, R/o. D.No. 5-1/1, Sivalayam Veedhi, Uppalaguptam, E.G.Dt.,

Opp-5: Alapati Venkateswara Rao, S/o. Lachanna, Hindu, aged 52 yrs, Andhra Paper Limited, Emp ID No. 278532, Operator in A Grade Dept, Converting and Finishing House, PF No: AP/6208/0946, Kadiyam, R/o. D.No. 7-11, Vinayaka Gudi Veedhi, Kadiyam. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,14,368/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 మరియు 5 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 152/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Narala Ramawna Murthy and Others ***...Opponents***

Opp-2: Korukonda Murali Krishna, S/o. Suryanarayana, Hindu, aged 52 yrs, Employee in Municipal Corporation, Junior Assistant, ID No. 0361389, Rajamahendravaram, R/o. D.no. 45-28-3/2, Thadithota, Rajamahendravaram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,00,412/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 150/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Konchada Rambabu and Others ***...Opponents***

Opp-2: Sidagam Satyanarayana, S/o. Appa Rao, Hindu, aged 53 yrs, Head Constable 2596, ID No. 2596, Anaparthy, GPF No. 115711/POL, Badratha No. 65396, R/o. D.No. B. Block, Alamuru, E.G.Dt., ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.1,46,155/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 51/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Undamatla Narasimha Murthy and Others ***...Opponents***

Opp-2: Pachipala Kanaka Durga Rao, S/o. P.S.R.Anjaneyulu, Hindu, aged 43 yrs, Building Construction, R/o. D.No. 13-67, Police Station Road, Kankipadu. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.3,26,962/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 53/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Undamatla Narasimha Murthy and Others ***...Opponents***

Opp-2: Singamsetti Naga Rama Kumar, S/o. Suryanarayana, Hindu, aged 50 yrs, Cable Net Works, Kadiyam, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapulanka. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.3,26,962/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 21/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Borugadda Prathiba and Others ***...Opponents***

Opp-3: Marri Ravi Chandra, S/o. M.Rebca, Hindu, aged 35 yrs, Manager, Union Bank of India, Emp. ID No: 697943, Location: Tadepalli, Dept, RO, Guntur, R/o. D.No. 113/E, Quarter, Ibrahimpatnam, Krishna Dist.,

Opp-5: Ganji Narendra Babu, S/o. Rajendra Babu, Hindu, aged 44 yrs, Travel Consultancy, R/o. D.No. 4-268/A, Mangalagiri, Guntur Dist., ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.15,05,911/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 మరియు 5 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 101/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
P.Jyothirmayee and Others ***...Opponents***

Opp-3: Namburi Rupa Kiran, S/o. Munivara, Hindu, aged 36 yrs, Lab Attendant, Govt. General Hospital, Emp. Code: 0657922, P.F. No. 110020808883, Guntur, R/o. D.No. 8-16-38, Raja Gopal Nagar, Agathavarappadu, Guntur. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,34,235/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 145/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Dwarampudi Durga Reddy and Others ***...Opponents***

Opp-2: Kovvuri Venkata Rama Reddy, S/o. Udaya Bhaskara Reddy, Hindu, aged 56 yrs, Real Estate and Land Lord, R/o. D.No. 1-78/2, Canal Road, Near Panchayati, Balabhadrapuram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.43,80,400/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 56/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Singamsetti Naga Rama Kumar and Others ***...Opponents***

Opp-2: Singamsetti Naga Rama Kumar, S/o. Suryanarayana, Hindu, aged 52 yrs, Civil Contractor, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapu lanka, Kadiyam Mandal. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.29,34,150/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 50/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Undamatla Narasimha Murthy and Others ***...Opponents***

Opp-2: Singamsetti Naga Rama Kumar, S/o. Suryanarayana, Hindu, aged 50 yrs, Cable Net Works, Kadiyam, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapulanka. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.3,86,337/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA